## ప్రజా సేవే పరమ ధర్మం - ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 2:**

గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 29 లక్షల 17 వేల 092 మొత్తంలోని 44 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్య సమయంలో తమకు సీఎం సహాయనిధి ద్వారా అందిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉందని, వెంటనే సహాయం అందజేయడంలో సహకరించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.




# పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు


# ప్రజానేత వైఎస్ రాజశేఖరరెడ్డి

## ఘనంగా వైఎస్సార్ వర్థంతి వేడుకలు. కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు

**తిరుపతి /పెన్ పవర్/ సెప్టెంబర్ 2**

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు అందరికీ ఆదర్శమని నేటికీ ప్రజానేతగా అందరి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు చెప్పారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రజారంజక పాలన అందించారని చెప్పారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారని తెలిపారు. అంతేకాకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ పథకం, 108 వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమం కోసం తపిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ కు ప్రజలు అండగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఏఐసీసీ బీసీసెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీ కృష్ణ, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ లు మాట్లాడుతూ ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ ఎందరో గొప్ప నాయకులను అందించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల






సంక్షేము, అభివృద్ధి కి వైఎస్సార్ ఎంతో పరితపించారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి డిస్ట్రిక్ట్ ఎస్టి విభాగం అధ్యక్షులు జ్యోతిశ్వర నాయక్, తిరుపతి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ ఫయాజ్, తిరుపతి సిటీ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు సలీముల్ల, తిరుపతి సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొడుగు చింత గోపి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ పోరాటానికి కాంగ్రెస్ మద్దతు**

గంగిరెడ్డుల కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు



సిపిఐ చేపట్టిన నిరసన దీక్షకు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మద్దతు ప్రకటించారు. 22 సంవత్సరాలుగా ఓటేరు వద్ద జీవిస్తున్న గంగిరెడ్డుల కుటుంబాలకు తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేంతవరకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు.



## ఘనంగా మహానేత 16వ వర్ధంతి వేడుకలు...

### *వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు మళ్లీ పుట్టరు....*





**సీతారామపురం పెన్ పవర్ఙసెప్టెంబర్ 2**

సీతారాంపురం మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి... ఎంపీటీసీ పాలగిరి అల్లూరు రాజు. మాజీ ఎంపీటీసీ... రామిశెట్టి తిరుపతయ్య... వెల్లడి. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు మంగళవారం సీతారామపురం లో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి ఘనంగా జరిగాయి. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు ఆధ్వర్యంలో యువత భారీగా పాల్గొని వైయస్సార్ వర్ధంతి వేడుకలకు హాజరయ్యారు. సీతారామపురం బస్టాండ్ కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంచిపెట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ ,108 అంబులెన్స్ , రైతులకు ఉచిత కరెంటు, జల యజ్ఞం వంటి పథకాలతో పేద ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి దగ్గరయ్యాడని అయితే ఆయన అకాల మరణం యావత్ రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని, ఆయన ప్రజల గుండెల్లో అమరుడై నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం బిట్ - 1 ఎంపీటీసీ పీసీ అల్లూరు రాజు, మాజీ వైస్ ఎంపీపీ రామిశెట్టి తిరుపతయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ చింతన బోయిన దుర్గయ్య, వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి బాలినేని మాబయ్య, బిట్టు2 . వైసీపీ నాయకులు ఏనుగుల రూపేష్. రవీంద్ర. సిద్దయ్య. శ్రీనివాసులు. వెంకటసుబ్బయ్య. వైసీపీ నాయకులు పొట్టి రామచంద్రయ్య, ధనార్జన్, సరస్వతి నారాయణ రాజు, పాలగిరి నవీన్, ఏనుగుల రూపేష్, ఆరేళ్ల కాశి యాదవ్, కలివెల సతీష్, జైపాల్, మంకెన సురేంద్ర, గిరి, కటారి శ్రీనివాసులు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెటర్నరీ రిజిస్టర్ గారికి విన్నతి

**తిరుపతి/ పెన్ పవర్/సెప్టెంబర్ 2**

ఆప్కాస్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయాలని గుర్తింపు కార్డును మంజూరు చేయాలని కోరుతూ ఆప్కాస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర వెటర్నరీ యూనియన్ కార్యదర్శి బి మునిరాజు ఉపాధ్యక్షులు గంగయ్య మాట్లాడుతూ ఆప్కా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ గత నాలుగు సంవత్సరాల నుంచి జీతాలు పెరగడం లేదు అని అన్నారు అదేవిధంగా వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తింప చేయలేదు దీనివలన చాలామంది ఉద్యోగస్తులు నష్టపోతు న్నారు జీతం చక్కగా చాకిరీ ఎక్కువ అయినా వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు సంక్షేమ పథకాలు గతంలో వర్తింపవుతున్నటివి కానీ ఇప్పుడు ఆ సంక్షేమ పథకాలు వర్తింపు కాకపోవడం ఫలితంగా చాలా మంది ఉద్యోగస్తులకు రేషన్ కార్డు తొలగించడం వితంతు పెన్షన్స్ తొలగించడం పెన్షనర్స్ తొలగించడం తల్లికి వందనం రైతుబంధు ఇలా ఏవి కూడా వర్తింప కావడం లేదు అన్నారు. దీని ఫలితంగా చాలా మంది నష్టపోతున్నారు. అదేవిధంగా గుర్తింపు కార్డు లేకపోవడం ఫలితంగా పోలీసుల దగ్గర ఇతర అధికారుల దగ్గర అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి తక్షణమే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రిజిస్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వింత పత్రం సమర్పించిన వారిలో వెటర్నరీ యూనివర్సిటీ యూనియన్ నాయకులు సుభాన్. నందకిషోర్. బాబు. మురళి నాయుడు. గురు కుమార్. మరియు యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున ఆప్కా ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే వ్యక్తి రాజశేఖర్ రెడ్డి

### డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి -ఘనంగా నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**బోగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 2**

దివంగత ముఖ్యమంత్రి మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన బోగోలు పంచాయతీ వైకాపా కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచి ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ప్రధానంగా ఆరోగ్యశ్రీ 108 పేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ రైతుల శ్రేయస్సు కోసం ఉచిత విద్యుత్ పథకాలను ప్రవేశపెట్టి మహనీయుడయ్యారని ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో ముందుగా బోగోలు బజార్ కూడలి వద్దగల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి వైయస్సార్ పేదల కోసం చేపట్టిన పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్ పర్రి అంకులయ్య బోగోలు మండల వైకాపా యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు ఎంపీటీసీ సభ్యులు ఏ కే సుందర్ రాజ్ కో ఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్ కళ్యాణ్ కుందుర్తి శ్రీనివాసులు పోతల ప్రసాద్ ఎస్ శ్రీనివాసులు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తి లో పేట బ్రదర్స్, కొట్టే సాయి అధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,సెప్టెంబరు 02**

జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు శ్రీ కాళహస్తి పట్టణంలో జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి,చంద్ర (పేట బ్రదర్స్) అధ్వర్యంలో రోటరి క్లబ్ నందు రక్తదానం శిబిరం మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున జనసైనికులు పాల్గొని తమ నాయకుడు పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొట్టేసాయి,గరికపాటి అధ్వర్యంలో చండి హోమం, రక్తదానం శిబిరం. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే సాయి, కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడు గరికపాటి చంద్ర అధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ నందు రక్తదానం శిబిరాన్ని స్తానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏరియా హాస్పిటల్ నందు ప్రారంభించారు. పాత బస్టాండ్ వద్ద అన్నదానం కార్యక్రమాన్ని కోలా ఆనంద్ ప్రారంభించారు. అలాగే శ్రీ కాళహస్తి ఆలయంలో కొట్టే సాయి,గరికపాటి చంద్ర ఇరువురు ఉపముఖ్యమంత్రి పేరుపై చండి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మహేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరుని మహా హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు

### భక్తులకు అన్నదానం




**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, సెప్టెంబరు 02**

వినాయక చవితి పర్వదినాల శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాజి శరవణ కుమార్ ఆధ్వర్యంలో కొండమీట్టలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మహా హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి,దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు. ముందుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నా రాయల్, కంటా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, జీవీకే రెడ్డి, పెరుమాళ్ చౌదరి,బాల గౌడ్,బాలు,యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులు



**గూడూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 2**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గూడూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగూరవం బాబు ఆదేశాల మేరకు, గూడూరు పట్టణ అధ్యక్షులు ఎం.డి గౌస్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పర్వతాలు శీను గౌడ్, గూడూరు నియోజకవర్గ ఇంచార్జి ఇంగిలాల భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. ఖిజర్, వైస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. అఫ్నాన్, చిల్లకూరు మండల అధ్యక్షుడు అశోక్, వాకాడు మండల అధ్యక్షుడు వినోద్, చిట్టీమూరు మండల అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయని, ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ

### ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్. షాను



**సీతారాంపురం పెన్ పవర్ సెప్టెంబర్ 2**

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువులను పోషణ్ ట్రాకర్ యాప్ తో పాటు, రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె మంగళవారం రంగనాయుడుపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తూ, ప్రీ స్కూల్ హాజరు శాతం పెరిగేలా చూడాలన్నారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు.

## అన్నంట్రస్ట్ నిత్యాన్నదాన కేంద్రానికి మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ



**పలమనేరు,పెన్ పవర్, సెప్టెంబరు 02**

గంగవరం మండలం లోని కీలపట్ల గ్రామంలోని అన్నంట్రస్ట్ నిత్యాన్నదాన కేంద్రానికి శ్రీకోనేటిరాయస్వామి దర్శనార్థం వచ్చే అశేష భక్తుల సేవార్థం పలమనేరు పట్టణానికి చెందిన వేణుగోపాల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి పూల చైతన్య మోహన్ సుమారు 2లక్షల రూపాయల పైన విలువైన మినరల్ వాటర్ ప్లాంటును అందించారు.ఈసందర్భంగా పూలచైతన్య మాట్లాడుతూ.. శ్రీకొనేటిరాయస్వామి దర్శనానికి ప్రతిరోజు వేలాదిమంది భక్తులు వస్తుంటారు.అలాగే విశేషమైన పర్వదినాలు, బ్రహ్మోత్సవాల సమయంలో కొన్ని వేలమంది దూరప్రాంతాల నుండి వస్తువుంటారు.ఇది అందరికి తెలిసిన విషయమే.కాగా ఇక్కడ వున్న అన్నం సొసైటీ కొన్ని సంవత్సరాలుగా వచ్చిన ప్రతి భక్తునికి అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తోంది.ఇందుకోసమై ఇక్కడ మినరల్ వాటర్ ప్లాంట్ అవసరం చాలా ఉందని గ్రహించి దానిని సమకూర్చడం కోసం అయనను అడిగిన వెంటనే రెండు లక్షల రూపాయల విలువైనటువంటి మినరల్ వాటర్ ప్లాంట్ తానే ఉచితంగా సమకూర్చానని చెప్పడమే కాకుండా చెప్పిన ఒక్కరోజులోనే మొత్తం వాటర్ ప్లాంట్ ను సహాయం చేసి అనేకమంది భక్తులకు ఉచిత మంచినీటిని సమాకూర్చారు.ఈ కార్యక్రమాన్ని జనసేన అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజున సెప్టెంబరు 2వ తేదీన ప్రారంభించామని ఆయన అన్నారు. ఇందులో అన్నం ట్రస్ట్ ప్రతినిధి శ్రీధర్,జనసేన నాయకులు చందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,సెప్టెంబర్ 2**

దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వద్ద గల వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కలిసి అంజలి ఘటించిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ రాజకీయాల్లో మహోన్నతమైనటువంటి స్థానంలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్ తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల అపర భగీరధుడిగా,పేద విద్యార్థుల ఆశాకిరణంగా, పేద రోగుల సంజీవనిగా, నిరంతరం పేద ప్రజల కోసమే జీవించినటువంటి ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా బిసి అధ్యక్షులు బాలరాజు, విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా వాడకం తగ్గించి

# నానో యూరియా వాడండి




**పలమనేరు,పెన్ పవర్, సెప్టెంబరు 02:**

యూరియా వాడకం తగ్గించి నానో యూరియా వాడాలని గంగవరం మండల వ్యవసాయ శాఖ అధికారిని రఖీబా ఆధ్వర్యంలో పి.ఏ.సి.ఎస్ కేంద్రం వద్ద మంగళవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఒక రోజుకు సుమారు 350మంది రైతులకు టోకెన్లు ఇస్తుండగా, యూరియా కోసం ఉదయం 5గంటల లోపే కేంద్రం వద్దకు భారీగా చేరుకొని క్యూ కట్టారు.రద్దీ కారణంగా రైతులను అదుపు చేసేందుకు అధికారులకు తలనొప్పిగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసుల పర్యవేక్షణలో రైతులను అదుపు చేస్తూ యూరియా పంపిణీ చేశారు.

**రైతు సేవాకేంద్రాల్లోనే యూరియా లభ్యం**

యూరియా కోసం మండలం లోని రైతులు మూకుమ్మడిగా గంగవరం మండల కేంద్రానికి రావలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపటి నుండీ ప్రతి పంచాయతీ నందున్న రైతు సేవాకేంద్రంలోనే యూరియా సరఫరా చేస్తామని వ్యవసాయ శాఖ అధికారిని రఖీబా అన్నారు.అలాగే ఇప్పుడు ఇచ్చే యూరియా 30కేజీల బస్తా ఒక ఎకరానికి పైగా వాడుకోవచ్చని,అంతేకానీ యూరియాను గడ్డికి చల్లారాదని అన్నారు. అయితే భవిష్యత్తులో యూరియా సరఫరా ఉండదని,నానో యూరియాను స్ప్రే చేసుకోవాలన్నారు.తద్వారా భూమిని సారవంతముగా ఉంచుకోవచ్చని,అంతే కాకుండా రైతులకు శ్రమ కూడా తగ్గుతుందని ఆమె తెలిపారు. ఇందులో పి.ఏ.సి.ఎస్.అధికారి జయప్రకాష్ మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వింగ్ టెక్ పరిశ్రమ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి కలెక్టర్ కు వామపక్షాల వినతి

**తిరుపతి/పెన్ పవర్/సెప్టెంబర్ 2**

రేణిగుంట సమీపంలోని వింగ్ టెక్ పరిశ్రమకు చెందిన 205 కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు విజ్ఞప్తి చేశారు. వింగ్ టెక్ పరిశ్రమ యాజమాన్యం మోసపూరితంగా ప్రవర్తించిందని, లక్స్ షేర్ పరిశ్రమకు అమ్మకానికి పెట్టి సంబంధిత సమస్యలు పరిష్కరించుకోకుండా 200 కోట్ల రూపాయల పైగా జిఎస్టి బకాయిలు పెట్టి కుట్రపూరితంగా వ్యవహరించిందని దీంతో కొనుగోలు చేసిన లక్స్ షేర్ కంపెనీ పరిశ్రమను తీసుకోవటానికి ముందుకు రాలేదని కలెక్టర్ కు వివరించారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ 205 కుటుంబాలు వీధులు పాలు అయ్యేట్టుగా ప్రవర్తించారని వింగ్ టెక్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాలని... లక్స్ షేర్ కంపెనీ ద్వారా పరిశ్రమను పునరుద్ధరణ చేపట్టాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్య తన దృష్టిలో ఉన్నదని కార్మికులకు నష్టం కలగని రీతిలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఐ ఎంఎల్ నాయకులు ఆర్. హరికృష్ణ,రాధాకృష్ణ, సిఐటియు నాయకులు ఎస్. జయచంద్ర, కే వేణుగోపాల్, సాయిలక్ష్మి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## నాయుడుపేటలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**నాయుడుపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం నాయుడుపేట పట్టణంలోని జువ్వలపాలెంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏం సి చైర్మన్,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,గిండి సతీష్,బాలు శెట్టి శేఖర్, సుమతీరావు,కళ్యాణ్,మున్నా, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు,టిడిపి నాయకులు బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుడికి ఘనంగా వీడ్కోలు...

## 7వ రోజు అంగరంగ వైభవంగా గంగమ్మ గుడికి గణనాథుడు....







**సీతారాంపురం పెన్ పవర్డసెప్టెంబర్ 2**

సీతారాంపురం పంచాయతీలోని రాజు గారి కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకొని ఏడవ రోజు న గణనాథుడు గంగమ్మ వాడికి బయలుదేరాడు. మంగళవారం నాడు పూజా కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమాలు ముగించుకొని. తరువాత ఉట్టి మహోత్సవం కార్యక్రమం తర్వాత లడ్డు లడ్డు వేలం పాట కార్యక్రమం జరిగింది. వేలం పాటలో మొదటి లడ్డును 21000 రూపాయలకు బాలగిరి అఖిల్ కుమార్ మరియు కలశం ను సాకే వీరకుమార్ నవీన దంపతులు పాడుకున్నారు. ఆ తర్వాత గణనాథుని ట్రాక్టర్ పై ఉంచి ప్రత్యేక అలంకరణ చేసి రాజు గారి కాలనీ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అంగరంగ వైభవంగా డీజే సౌండ్ ల మధ్య.. డప్పు వాయిద్యాల మధ్య. టపాకాయలు పేలుస్తూ.. నృత్యాలతో కోలాటాలతో. బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ ఆ ప్రాంతమంతా మారు మోగిపోయింది. గణనాథుడిని చూసేందుకు గ్రామ ప్రజలంతా బారులు తీరి గణనాథుడికి టెంకాయలు సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని రాజు కాలనీ గణేష్ కమిటీ వాళ్లు.. పాలగిరి అల్లూరి రాజు. ముద్దు కృష్ణంరాజు. శ్రీహరి రాజు. అఖిల్ కుమార్. పుష్ప. నవీన్. సుధా. సునీల్ కుమార్ రాజు... కమిటీ మెంబర్ పాలగిరి శ్రీనివాసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## శ్రీకాళహస్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ







**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,సెప్టెంబర్ 2**

శ్రీకాళహస్తిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. బృందమ్మ కాలనీలో రూ.16 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణం, ప్రాజెక్టు వీధిలో రూ. 60 లక్షల వ్యయంతో కాలువలు, డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వర్షం వస్తే ఇళ్లలోకి నీరు చేరేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**బోగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 2**

జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి; పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బోగోలు బజార్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం జనసేన పార్టీ బోగోలు మండల ప్రధాన కార్యదర్శి; గంగపట్ల సురేష్; ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగ పట్ల సురేష్, బోగోలు టిడిపి కన్వీనర్ మాలే పాటీ నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తు లో; పవన్ కళ్యాణ్; మరిన్ని ఉన్నత రాజకీయ; పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి జె పి పార్టీ, నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు; నూకసాని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులుఫిలిప్, బోగిరి ప్రభాకర్, శ్యాంసుందర్,; ;జనసేన పార్టీ; మండల కార్యదర్శి; కొమరి ప్రకాశ్, నియోజకవర్గ మత్స్యకార విభాగం అధ్యక్షుడు డాక్టర్. రవి, మండల కార్యదర్శి జక్కల వెంకటేష్ ,మునుస్వామి , వినయ్ మరియు కూటమి నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు లు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ రాజశేఖరరెడ్డి -మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ్

**పలమనేరు,పెన్ పవర్, సెప్టెంబరు 02**

సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్రమేనని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ్ అన్నారు.మంగళవారందివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పలమనేరు అర్బన్ మార్కెట్ యార్డ్ లో ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటే గౌడ మాట్లాడుతూ.. వైయస్ఆర్ మన నుంచి దూరమై నేటికి 16 సంవత్సరాలు.సంక్షేమం అభివృద్ధి,దూరదృష్టి, విలువలు,విశ్వసనీయత,ఆదర్శ రాజకీయాలు వంటి మాటలు విన్నప్పుడల్లా ఆయనే గుర్తొస్తారు.ఆయన దూరదృష్టితో తీసుకున్న అనేక నిర్ణయాలు అద్భుత ఫలితాలనిచ్చాయి. జలయజ్ఞం అందుకు ఒక మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పలమనేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు.పలమనేరు పట్టణవాసుల దాహార్తిని తీర్చేందుకు రూ.52 కోట్లతో మండలంలోని కాలువపల్లి సమీపంలో కౌండిన్య రిజర్వాయర్ను నిర్మించిన ఘనత ఆ మహానుభావుడికే దక్కుతుందని..ఈ జలాశయాన్ని చూసినప్పుడల్లా మహానేత గుర్తుకు వస్తున్నాడని పేర్కొన్నారు.అలాగే నియోజకవర్గంలో రూ.150 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారని, పలమనేరు మున్సిపాలిటీ భవనం కోసం రూ.కోటి మంజూరు చేశారని, నేడు పట్టణంలో అందంగా కనిపిస్తున్న మున్సిపల్ భవనాన్ని చూసినప్పుడల్లా ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ ను తలచుకుంటారని.అదే విధంగా పలమనేరు నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంలో కూడా అభివృద్ధి చేసేందుకు రూ.16 కోట్లతో 632 ఎక రాల్లో గంగవరం మండలంలోని గండ్రాజుపల్లి వద్ద సెజ్ల నిర్మాణాన్ని చేపట్టారని,ఇలా పలమనేరు అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో వుందని తెలిపారు.రైతుల ఆత్మహత్యలకు వ్యవసాయ సమస్యలే కారణం



కాదనీ, విద్య, వైద్యం వంటివి కార్పొరేట్ల చేతుల లోకి వెళ్లడం వల్ల రైతులు మరిన్ని అప్పులు చేయవలసివచ్చి ఆత్మ హత్యలకు పాల్పడ్డారనీ కమిషన్ పేర్కొంది. దీంతో వైయస్ఆర్ 'ఫీజు రీయింబర్స్‌మెంట్', 'ఆరోగ్య శ్రీ' పథకాలను ప్రవేశపెట్టారు. వైయస్ఆర్ తరహాలోనే జగన్‌మోహన్ రెడ్డి కూడా రైతు భరోసా అమ్మ ఒడి,నాడు%--%నేడు వంటి పథకాలు అమలు చేశారన్నారు.ఇవి చూడటానికి సంక్షేమ పథకాలు అనిపిస్తున్నా, ఈ పథకాల వల్ల రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో నాయకులు పట్టణ వైసీపీ అధ్యక్షులు హేమంత్ కుమార్, మురళికృష్ణ,చెంగారెడ్డి,బాలాజీ నాయుడు,శ్యాం సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు. వైద్యం పేదలకు అందుబాటులోకి రావాలంటే వైద్యశాలలను మెరుగు పరచడంతో పాటు, డాక్టర్ల నియామకం అత్యంత కీలకం అని గుర్తించారు. ప్రతి జిల్లాకూ ఒక మెడికల్ కళాశాల, దానికి అనుబంధంగా హాస్పిటల్ ఏర్పాటు జరిగితే డాక్టర్ల కొరత తీరి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించవచ్చని భావించారు. ఆ దిశగానే నాడువైయస్ఆర్,నేడు జగన్ అడుగులు వేశారని తెలిపారు..

## మహిళా సాధికారితకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ




**నాయుడుపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

ఆర్థిక,సామాజిక,రాజకీయ అసమానతలు తొలగించి మహిళా సాధికారిత సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణ సమీపంలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మహిళా అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశారని తెలియజేశారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.రైతులు, మహిళలు,యువత, పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ పరిశీలకులు జెడ్ శివప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కట్టా వెంకటరమణారెడ్డి,అశోక్ రెడ్డి, సంచి కృష్ణయ్య,విజయ్ కుమార్ నాయుడు,ధారా అంకయ్య,శ్రీరాం ప్రసాద్,గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్,చెందేటి సుజాత,తుపాకుల కన్నెమ్మ,కాపులూరు చక్రపాణి, పలుకూరు ముత్యాలయ్య, పరసా రాజా,బల్లి ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవాపురస్కార గ్రహీతకు సన్మానం



**పలమనేరు,పెన్ పవర్,సెప్టెంబరు 02,**

గత ఆగస్టు15వ తేదిన వివిధారంగాల్లో ఉత్తమ సేవలు అందించి నందుకు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశగా పనిచేస్తున్న కలగటూరు గ్రామానికి సంబంధించిన సుమిత్రకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నందుకు మంగళవారం గంగవరం మండల ప్రధాన వైద్యులు శ్రీనివాసులు తో బాటు వైద్యులు లహరి మరియు వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## పెళ్లకూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**పెళ్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పెళ్లకూరు మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పొలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం స్థానిక వైసిపి నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి,రైతు బాంధవుడు వై.ఎస్. రాజశేఖర్రెడ్డి అని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందించిన అభివృద్ధి ప్రదాత వైయస్సార్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తి రెడ్డి, మోహన్ రెడ్డి, మధు నాయుడు,గంజి మాతయ్య, సుధారాణి, కుమార్ స్వామి, అట్ల కృష్ణయ్య, సాగి జితేంద్ర, గంజి దయా కృష్ణ, యాళ్ళు మోహన్,నీలం నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## రావులపాడులో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**పెళ్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రావులపాడు లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచ్ గెంజి మాతయ్య, పెళ్లకూరు మండల వైయస్సార్ సిపి బీసీ సెల్ అధ్యక్షుడు గెంజి దయా కృష్ణ ఈ కార్యక్రమంలో అక్కపల్లి వెంకటేశ్వర్లు, పల్లిపాకులు వెంకటరత్నం, అంజూర రామచంద్రయ్య ,యాడమల్లి ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొన్న టిప్పర్ యువకుడు మృతి




**పెళ్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

పెళ్లకూరు మండల పరిధిలోని 71 వ జాతీయ రహదారి అరబిందో అపార్ట్మెంట్ సమీపంలో స్కూటర్ ని టిప్పర్ ఢీకొన్న సంఘటన జరిగింది. ఈ ఘటనలో మోదుగుల పాలెం గ్రామానికి చెందిన దువ్వూరు ప్రోషన్ ఉరఫ్. చెర్రీ (18) ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. దుకాణానికి అవసరమైన సరుకులను స్కూటర్లో తీసుకొని ఇంటికి వెళుతున్న సమయంలో అరబిందో అపార్ట్మెంట్ సర్వీస్ రోడ్డులో టిప్పర్ వెనుక నుండి స్కూటీని బలంగా ఢీకొనడంతో రక్త గాయాలతో ప్రాణాలు విడిచాడు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలంలో పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లెక్క లేనన్ని హృదయాల్లో చెరగని ముద్ర పవన్ కళ్యాణ్..

### ఉమ్మడి జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు.

### రాష్ట్ర అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ సహకారం మరువలేనిది..

### బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్..









**పెన్ పవర్ బ్యూరో బాపట్ల సెప్టెంబర్ 2:**

వెండితెరపై పవర్ స్టార్ రాజకీయాల్లో పీపుల్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో అంగరంగ వైభవంగా బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ నిర్వహించారు.. బాపట్ల పట్టణంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ అందరికీ సీట్లు పంచారు. అనంతరం బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ లో ప్రారంభించారు.. 55 మంది పైగా పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారని వారు తెలిపారు.... ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుత్ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ముందుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని 55 మందికి పైగా రక్తదానం చేయటం చాలా సంతోషదాయకమని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.. విన్నకోట సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతుడు ఆయనకు ఆ శక్తినివ్వాలని ఆయన ఆకాంక్షించారు..

పవర్ స్టార్ జనసేన ని డిప్యూటీ సీఎం... ఇది పవన్ కళ్యాణ్ సాధించిన విజయాలు... ఈ ప్రయాణం వెనుక అకుంఠిత దీక్ష వీరోచిత పోరాటం ఆత్మవిశ్వాసం అనే ఆయుధాలు.. అందుకే పవన్ కళ్యాణ్ గుండెల్లో పెట్టుకొని కోట్లాదిమంది అభిమానులు ఉన్నారు.. అన్న చిరంజీవి చూపిన బాటలోనే (సినిమా) పవన్ ఎదుగుతూ.. రాజకీయాల్లోనూ తనదైన విలక్షణతను చాటుకున్నారు. సెప్టెంబర్ 2 తన 54వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నా చేత కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి రక్తాన శిబిరాన్ని ప్రారంభించిన విన్నకోట సురేష్ కు అభినందనలు తెలిపారు..

**అభిమానులు జనసైనికులు సినీ రాజకీయ ప్రముఖులు ఎందరో శుభాకాంక్షలు తెలియజేశారు...**

అడుగడుగునా సామాన్యుడి పక్షం అణువణువునా సామాజిక స్పృహ, మాటల్లో పదును చేతల్లో చేవ... జన సైన్యానికి ధైర్యం.. మాటలకు కట్టుబడే తత్వం రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు కార్యకర్తలు ప్రజలు దీవెనలతో మీరు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఎన్నో విజయ శిఖరాలను అందుకోవాలని పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో మీ సహకారం మరువలేనివని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన సైనికులు పవన్ కళ్యాణ్ వీర అభిమానులు, విన్నకోట సురేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...విన్నకోట సురేష్ గాదె వెంకటేశ్వర్లు గుంటుపల్లి తులసి మార్కెటింగ్ ఆడ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్ డి శీలం శ్రీనివాసరావు గొట్టిపాటి శ్రీకృష్ణ గారు శిఖ బాలు కారుమూరి అంజనేష్ పసుపులేటి మహేష్ తిరుమల శెట్టి దయాసాగర్ బండి రామ్మూర్తి నాయుడు కత్తి నాగలక్ష్మి బాబు విష్ణు మాలక్కల చంద్రమోహన్ పడమటి ధర్మారావు గౌడ్ పోలేపల్లి వెంకటేశ్వరరావు విన్నకోట అశోక్ కుమార్ ఈమని మణిదీప్ సంగీత ఏసుబాబు కోకిరాశేఖర్ రెడ్డి పెద్ది నాగ కుమార్ కుమార్ సాయిన రాంబాబు చిలకల సురేంద్ర గుర్రాల రామారావు తాంధ్ర రాధాకృష్ణ ఇక్కుర్తి పూర్ణచంద్రరావు గుర్రాల పెద్దబాబు గరిగంటి శ్రీనివాసరావు ఆరుమళ్ళ సుజిత్ కుక్కిరాల రాజేంద్ర నవబోతు తేజ బాలకోటి కిషోర్ పేర్లి కృష్ణ మాడ బుచ్చిబాబు దండుప్రోలు బాలు సంఘాని నేతాజీ దండుప్రోలు దుర్గాప్రసాద్ గణేష్ సూర్య శివ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం శ్రేష్ఠమైనది

**-బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ.**



**భట్టిప్రోలు, పెన్ పవర్ సెప్టెంబర్ 2**

సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల కమిటీ సమావేశం మండలంలోని కోనేటిపురం గ్రామం నందలి హరిజనవాడ శ్రీ కోదండ రామాలయంలో మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు అధ్యక్షత న మంగళవారం జరిగింది.జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనదని,అలాంటి ధర్మాన్ని మండల కమిటీ సభ్యులు హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 13 వ తేదీ రెండవ శనివారం సత్సంగం,3, 17 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. 7తేదీలో భాద్రపద శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని అన్ని దేవాలయాల్లో సామూహిక హారతులు మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ,ముద్దా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నా టవర్ సెంటర్ నుండి మణిపురం బ్రిడ్జి వరకు రోడ్లు, డ్రైన్లు ఆక్రమణ తొలగించాలి

**-కమిషనర్ పులి శ్రీనివాసులు**



**పెన్ పవర్, గుంటూరు, సెప్టెంబర్ 02**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జిన్నా టవర్ సెంటర్ నుండి మణిపురం బ్రిడ్జి వరకు రోడ్లు, డ్రైన్లు ఆక్రమణ చేసుకొని, ట్రాఫిక్ సమస్య, మురుగుపారుదలకు అడ్డంకిగా ఉన్న ఆక్రమణదారులు ఈ నెల 6వ తేదీ నాటికి స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తుది హెచ్చరిక చేస్తున్నామని, లేకుంటే జిఎంసి సిబ్బందే స్పెషల్ టీంలతో ఆక్రమణలను సమూలంగా తొలగిస్తారని కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన డ్రైన్లు పొంగి మురుగు రోడ్ల మీదకు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజల నివాసాల్లోకి వెళ్లడం వలన పలు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. అలాగే డ్రైన్ టు డ్రైన్ రోడ్ విస్తరణ చేపట్టనున్నామన్నారు. రోడ్లకు ఇరువైపులా, డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణల వలన పూడికతీత పనులు చేపట్టడానికి ఆటంకంగా ఉంటుందన్నారు. కనుక ఆక్రమణదారులకు ఇప్పటికే పలు దఫాలు ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలిపామని, ఈ నెల 6వ తేదీ తర్వాత పట్టణ ప్రణాళిక సిబ్బంది, పోలీసులు తొలగిస్తారని, అందులో జరిగే నష్టానికి ఆక్రమణదారులే భాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్ల విస్తరణ, డ్రైన్లలో మురుగుపారుదలకు ఆక్రమణలు తొలగింపు తప్పదని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీ రాజ్ వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టిన పవన్ కళ్యాణ్

*అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్*

**పెన్ పవర్ చల్లపల్లి సెప్టెంబర్ 02**

ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లపల్లి రాష్ట్రంలో గ్రామ స్వరాజ్య సాధనకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు ఊపిరి పోశారన్నారు. తద్వారా నియోజకవర్గంలో విస్తృతంగా సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దాసరి సురేష్, పంచాయతీ ఈఓ సీహెచ్ ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు సుదాని నందగోపాల్, సోమరౌతు చిన్మయికృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికి వినతిపత్రం -ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, సెప్టెంబర్.02.**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొత్తగా మూడు(3), 33/11 కె.వి సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని కోరారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలసి సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి, మంత్రి గొట్టిపాటి రవితో మాట్లాడుతూ... గుంటూరులో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకీ పెరుగుతోందని, వేసవి కాలంలో 11 కె.వి ఫీడర్లు ఓవర్ లోడ్ అవ్వడం వల్ల తక్కువ వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రాజధాని సమీపంలో ఉన్న గుంటూరు నగరం వేగంగా విస్తరిస్తోందని, భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరగబోతోందని దృష్టిలో పెట్టుకొని 24 గంటలు నిరంతరాయంగా మంచి వోల్టేజ్ తో కరెంట్ సరఫరా అందించాలంటే కొత్త సబ్ స్టేషన్లు అత్యవసరమని తెలిపారు. కాబట్టి ఏ టి. అగ్రహారం, జెడ్. పి.కాంపౌండ్, సంపత్ నగర్ సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని కోరగా, వెంటనే మంత్రి గొట్టిపాటి రవి సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అయితే లో ఓల్టేజి సమస్య దృష్ట్యా, రెండు సబ్ స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరగా, మంత్రి గొట్టిపాటి రవి సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సబ్ స్టేషన్లు పూర్తికావడం ద్వారా గుంటూరు పశ్చిమలో వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు 24-7 నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదినోత్సవం-రాజేష్





**భట్టిప్రోలు, పెన్ పవర్ సెప్టెంబర్, 02:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండలంలోని సూరే పల్లి,వేమవరం గ్రామా ల లో దీవి విద్యాసాగర్ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త, వేమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్పర్సన్ ఊ సా రాజేష్ పాల్గొని వేమవరంలో నూతనంగా నిర్మించిన జెండా దిమ్మను ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. అనంతరం కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అక్కడ ఉన్న పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.అనంతరం సూరేపల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిళు ,,తదితర సామాగ్రితో కూడిన కిట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీ రంగంలో కోట్ల సంపాదన వదులుకొని పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో జనసేన పార్టీని స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నరని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టిరవీంద్ర,ఎర్రంశెట్టి సత్యనారాయణ జనసేన కార్యకర్తలు పాల్గోని కేక్ కటింగ్ లో పాల్గొని స్వీట్లు పంచిపెట్టారు.

## పేటలో అసిస్ట్, స్కిల్ సోనిక్స్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 02:**

పట్టణంలోని అసిస్ట్ సంస్థ కార్యాలయంలో, అసిస్ట్ మరియు స్కిల్ సోనిక్స్ సంయుక్తంగా ఒక మెగా జాబ్ మేళాను నిర్వహించాయి. ఈ మేళాకు నిరుద్యోగ యువత నుండి మంచి స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, స్కిల్ సోనిక్స్, హెటిరో డ్రగ్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని ఉద్యోగార్థులను ఇంటర్వ్యూ చేశాయి. ఈ సందర్భంగా అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం.విష్ణుప్రియ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ఉపాధి అవకాశాల అవసరాన్ని, మరియు వాటిని కల్పించడంలో అసిస్ట్ సంస్థ చేస్తున్న కృషిని వివరించారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 150 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. వారిలో వివిధ కంపెనీల ప్రతినిధులు 73 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అసిస్ట్ సిబ్బంది, కంపెనీల ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. ఈ రకమైన జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంతగానో తోడ్పడుతున్నాయి.

## వైయస్ విగ్రహానికి నివాళులర్పించిన అశోక్ బాబు

**భట్టిప్రోలు, పెన్ పవర్ సెప్టెంబర్, 02:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో ని రైల్వే గేట్ సమీపంలోనున్న మహానేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వ రికూటి అశోక్ బాబు. మంగళవారం మధ్యాహ్నం అశోక్ బాబు విచ్చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పడమటి శ్రీనివాసరావు, కే పిచ్చియ్య శాస్త్రి, కౌతరపు పద్మావతి, వేల్పూరి చిన్నారి, నాగేశ్వరరావు, పసుపులేటి ధర్మారావు,వేల్పూరి కోటేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచులు, పలు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

